క్లుప్తంగా

సమస్యలు పరిష్కరించాలి



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ శివ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం తెయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.యాదగిరిని కలిసి వినతి పత్రం అందజేశారు. మాజీ వీసీ ప్రొఫెసర్ రవీందర్ అవినీతి అక్రమాల్లో భాగస్వామ్యమైన అవినీతి అధికారులు, సిబ్బందిపై వెంటనే చర్యలు తీసుకోవాలని లేదంటే, అందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అలాగే తెయూ హెల్త్‌సెంటర్‌లో ఎంబీబీఎస్ డాక్టర్‌ను నియమించాలని భారతీయ విద్యార్థి మోర్చ (బీవీఎం) రాష్ట్ర కార్యదర్శి జీవీఎం విఠల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు తెయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.యాదగిరిని కలిసి వినతిపత్రం అందజేశారు .నాయకులు సాయికుమార్, వర్సిటీ ఉపాధ్యక్షుడు సాయికృష్ణ, ప్రమోద్, నాగరాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పోరాటాల ఫలితంగానే డిగ్రీ కళాశాల మంజూరు



డిచ్‌పల్లి: విద్యార్థుల పోరాట ఫలితంగానే డిచ్‌పల్లి మండలానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరైందని జిల్లా పీడీఎస్‌యూ ప్రధాన కార్యదర్శి కర్క గణేష్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కళాశాల పనులను వచ్చే సంవత్సరం మార్చిలోగా పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులను కోరారు. నాయకులు సలీం, శీను, నందు, మహిపాల్ అశ్విత్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ పెంచే వారికే మా ఓటు



నిజామాబాద్‌నాగారం: తమకు పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చిన వారికే రాబోయే ఎన్నికలలో తమ ఓటు వేస్తామని తెలంగాణ ఆల్ పెన్షనర్స్‌- రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు పేర్కొన్నారు. నాందేవ్‌వాడలోని సంఘ భవనంలో శుక్రవారం వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లకు నెలకు రూ. 9000 పెన్షన్ చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం 'నో ఇంక్రీజ్ ఇన్ పెన్షన్ నో వోట్' స్టిక్కర్లను విడుదల చేశారు. జిల్లా శాఖ గౌరవ అధ్యక్షుడు శాస్త్రుల దత్తాత్రేయ రావు, అధ్యక్షులు రాంమోహన్, కార్యదర్శి మదన్‌మోహన్, ఉపాధ్యక్షులు భోజారావు, జార్జ్, ప్రసాదరావు, అందే సాయిలు, నరసింహస్వామి, అద్దంకి ఉషన్, పురుషోత్తం, శిర్ప హనుమాన్లు, రాధా కిషన్, శంకర్ పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ ఎంపికలు



నిజామాబాద్‌నాగారం: నాగారంలోని రాజారాం స్టేడియంలో శుక్రవారం జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు రాష్ట్రస్థాయి ఎంపికలు నిర్వహించారు. 600 మీటర్లు, 800, 2000మీటర్లు, 3000మీటర్లు, అండర్ 14, అండర్ 16 ,అండర్ 18 , అండర్ 20, స్త్రీ, పురుష విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ఎంపికైన క్రీడాకారులను ఆగస్టు 20న రాష్ట్రస్థాయికి పంపిస్తామన్నారు. అధ్యక్ష కార్యదర్శులు రత్నాకర్ నరాల ,రాజా గౌడ్ ఉప్పునూతి, ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నరసయ్య, జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వైఆర్ డేవిడ్, కపిల్ పవర్ జిల్లా వెయిట్ లిఫ్టింగ్ సంఘ కార్యదర్శి జైపాల్, సౌజన్య సంధ్య, పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్‌నాగారం: నగరంలో మున్సిపల్ సానిటేషన్ అధికారుల వేధింపులకు కార్మికుడు రవి ఆత్మహత్య చేసుకున్నాడని, వెంటనే శా ఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని బీఎల్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. రేపు చలో కలెక్టరేట్‌కు పిలుపునిచ్చారు. యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

బడుగుల ఆశాజ్యోతి పాపన్నగౌడ్

- గౌడ సంఘాల నాయకులు
- ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి



నగరంలో పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు



కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో..

సిరికొండ/జక్రాన్‌పల్లి/నిజామాబాద్ నాగారం: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని గౌడ సంఘాల నాయకులు పేర్కొన్నారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో శుక్రవారం పాపన్న గౌడ్ జయంతి వేడుకలను గౌడ సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంతోపాటు మండలాలు, గ్రామాల్లో గౌడ సంఘాల నాయకులు, నేతలు సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం, చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ.. ప్రభుత్వం సర్దార్ పాపన్న జయంతిని అధికారికంగా నిర్వహించడం గౌడ్‌లకు ఆనందాన్ని కల్గించిందన్నారు.



పెద్దవాల్గోట్‌లో..



జక్రాన్‌పల్లిలో..



నిజామాబాద్ నగరంలో..

జిల్లాకు తలమానికం.. ఖిల్లా రామాలయం

- ఆలయ అభివృద్ధికి మరింత కృషి
- రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్
- ఆలయ నూతన కమిటీ కార్యవర్గం ప్రమాణ స్వీకారం





సభ్యులతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే గోవర్ధన్.. నిధుల ప్రొసీడింగ్స్ అందజేస్తున్న ఎమ్మెల్యే

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): చారిత్రక ప్రసిద్ధి పొందిన డిచ్‌పల్లి ఖిల్లా రామాలయం జిల్లాకు తలమానికంగా భాసిల్లుతుందని ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. డిచ్‌పల్లిలోని ఖిల్లా రామాలయంలో శుక్రవారం ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై, రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్‌గా పొద్దుటూరి మహేందర్ రెడ్డి, డైరెక్టర్లుగా కందగిరి వినోద్, నల్ల నిర్మల, అసది జయసుధ, గట్టావలి సాగర్, ఆలయ ప్రధానార్చకులు సుమిత్ దేశ్‌పాండే ప్రమాణ స్వీకారం చేయించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పరమ భక్తుడని, శ్రీరాముల వారి దయతో కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అవుతారని పేర్కొన్నారు. త్వరలోనే ఎమ్మెల్సీ కవిత సహకారంతో ఆలయానికి శిఖరం ఏర్పాటు చేస్తారని తెలిపారు. అనంతరం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. జిల్లా దేవాదాయ, ధర్మాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ నాయిని సుప్రియ, నుడా చైర్మన్ ఈగ సంజీవ రెడ్డి, ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబరి మోహన్, సర్పంచ్ గడ్డం రాధకృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ గజవాడ జైపాల్, ఉప సర్పంచ్ అసది రవీందర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నిధుల ప్రొసీడింగ్ పత్రాల అందజేత..

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో ఎస్సీ కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి, పలు అలయాల అభివృద్ధికి శుక్రవారం ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ నిధుల ప్రొసిడింగ్ పత్రాలను ఆయా సంఘాల నాయకులకు పంపిణీ చేశారు. అలాగే రూరల్ నియోజకవర్గ పెయింటింగ్ అసోసియేషన్ భవన నిర్మాణానికి నిధులు ఇవ్వాలని అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేను కలిశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. నాయకులు మధుకర్ రావు, సాలు గారి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు..

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని పలు బాధిత కుటుంబాలకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అందజేశారు. నుడా చైర్మన్ ఈగ సంజీవ్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, ఎంపీటీసీ ముత్యం, నాయకులు మొచ్చ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు చేయలేం!



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న వీఆర్‌ఏలు

సుభాష్‌నగర్: మున్సిపాలిటీలో సర్దుబాటు చేసిన వీఆర్ఏలతో పారిశుధ్య పనులు చేయిస్తున్నారని, ఆ పనులు తాము చేయలేమని తెలంగాణ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్షుడు గైని దయాసాగర్ పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో ఆయన కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా దయాసాగర్ మాట్లాడుతూ.. నిజామాబాద్ మున్సిపాలిటీలోని పబ్లిక్ హెల్త్ వర్కర్లుగా 126 మందిని సర్దుబాటు చేశారని తెలిపారు. వారితో పారిశుధ్య పనులు చేయిస్తున్నారని వివరించారు. తమను రెవెన్యూ శాఖలోనే కొనసాగించాలని, కనీసం ఆఫీస్ సబార్డినేట్ అయినా ఇప్పించాలని కోరుతున్నారు. నాయకులు ప్రకాశ్, నడ్పి గంగాధర్, లక్ష్మణ్, కైలాస్, నాగరాజు, సాయిలు, సుశీల, జరీనా బేగం, భారతి, స్వరూప, రాధ, లక్ష్మీ, శంకరమ్మ, స్వరూప, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

సుభాష్‌చంద్రబోస్‌కు ఘన నివాళి

సిరికొండ: మండల కేంద్రంలో గల సత్యశోధక్ పాఠశాలలో స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నేతాజీ చిత్రపటానికి ప్రిన్సిపాల్ నర్సయ్య, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గృహలక్ష్మి దరఖాస్తులపై సర్వే

జక్రాన్‌పల్లి: మండలంలోని ఆయా గ్రామాల్లో గృహలక్ష్మి దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి అధికారులు సర్వే నిర్వహించారు. అధికారులు బ్రహ్మానందం, ప్రవీణ్, కార్యదర్శి భరత్‌కుమార్ పాల్గొన్నారు.

ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలో స్వేరోస్ పదం చేర్చడం హర్షణీయం

జక్రాన్‌పల్లి: స్వేరోస్ పదాన్ని ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలో చేర్చడం హర్షణీయమని స్వేరోస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సాయి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం, ఆత్మగౌరవం సాధనే లక్ష్యంగా పురుడుపోసుకున్న స్వేరోస్ ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలో చోటు లభించడం హర్షించదగ్గ విషయమన్నారు.

విద్యార్థులకు ఉపన్యాస పోటీలు

నిజామాబాద్ సిటీ: ప్రపంచ యువజన దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో శుక్రవారం నిజామాబాద్ ప్రభుత్వ డిగ్రీ ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు ఉపన్యాస పోటీలను నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షుడు భూలోకం విజయ్ కాంత్‌రావు తెలిపారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. క్లబ్ కార్యదర్శి వీరబ్రహ్మం , ప్రాజెక్టు చైర్మన్ చంద్రశేఖర్, పాల్గొన్నారు.

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ప్రభుత్వ పాఠశాలలో స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా ఆధ్వర్యంలో భారతదేశ అంతరిక్ష యానం, విజయాలు అనే అంశంపై పోటీ పరీక్ష నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శి ధర్మేందర్లు విజేతలను ప్రకటించారు.

ఎస్సై ఉద్యోగానికి ఎంపిక

మోపాల్(నిజామాబాద్‌రూరల్): బోర్గాం(పి) గ్రామానికి చెందిన జీవన్‌రెడ్డి ఎస్సై ఉద్యోగం సాధించాడు. దీంతో శుక్రవారం ఆయనను మోటాటిరెడ్డి సంఘం సభ్యులు సన్మానించారు. సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ

సిరికొండ: సిరికొండ మండల తహసీల్దార్‌గా రవిందర్‌రావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. జగిత్యాల జిల్లా నుంచి రవిందర్‌రావు ఇక్కడికి బదిలీ అయ్యారు.

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మోపాల్ తహసీల్దార్‌గా ఖాజా ఖుద్బుద్దీన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కరీంనగర్ జిల్లాలో డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు చేపట్టిన ఖాజా ఖుద్బుద్దీన్ పదోన్నతిపై ఇక్కడకు బదిలీపై వచ్చారు.

సిక్కుమతాధిపతులకు గౌరవ వేతనం ఇవ్వాలి

నిజామాబాద్‌అర్బన్: సిక్కుమతాధిపతులకు గౌరవ వేతనం ఇవ్వాలని కాంగ్రెస్ నాయకుడు కైసర్ శుక్రవారం మైనార్టీ సంక్షేమ శాఖ ఇన్‌చార్జి అధికారి రమేష్‌కు వినతిపత్రం ఇచ్చారు. ముస్లింలలోని ఇమామ్, హిందువుల్లోని పూజారులకు ఇస్తున్న మాదిరిగానే సిక్కువారికి కూడా గౌరవ వేతనం ఇవ్వాలని వినతిపత్రం ఇచ్చారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్ సిటీ: నగరంలోని ఈస్ట్ బ్యాంకు కాలనీలో శుక్రవారం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షుడిగా రామారావు చౌహన్, అధ్యక్షుడిగా శ్రీకాంత్, సహ అధ్యక్షుడిగా మల్లెపూల నరసింహచారీ, కార్యదర్శిగా రాథోడ్ దయసింగ్, కోశాధికారిగా సీహెచ్ రాజయ్య, ఉపాధ్యక్షులుగా సునీల్, లక్ష్మీకాంత్, ధర్మరాజు, సంయుక్త కార్యదర్శులుగా దివాకర్ రాథోడ్, రేగుంట గణేష్, నారాయణ శెట్టి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కొండా శ్రీనివాస్, ముజ్జ భాస్కర్, సాంస్కృతిక కార్యదర్శులు విజయ్, గిరీష్, ప్రచార కార్యదర్శులు మల్లెపూల నవీన్, ఇంగు శ్రీనివాస్, మహిళ సభ్యులుగా ఆశ, ఛాయ, 9మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

సమాచారం..

నేడు నగరంలో విద్యుత్ అంతరాయం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని పలు డివిజన్లలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండనున్నట్లు ఏడీఈ టౌన్‌-1,2,3 చంద్రశేఖర్, రాజశేఖర్, వీరేశంలు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ మరమ్మతుల కారణంగా ఉదయం 8గంటల నుంచి 12గంటల వరకు పవర్ హౌస్, తిలక్ గార్డెన్, వినాయక నగర్, బోర్గం, దుబ్బ, ముబారక్ నగర్, సుభాష్ నగర్, అర్సపల్లి, మిర్చి కాంపౌండ్, న్యూ హౌసింగ్ బోర్డు ఉప కేంద్రాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోవాలి

నిజామాబాద్‌అర్బన్: గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులు నేటి నుంచి ఈ నెల 21లోపు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోవాలని కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ అబ్దుల్ రఫీ ఒక ప్రకటనలో తెలిపారు. లేదంటే విద్యార్థులు పొందిన సీటు కోల్పోతారని తెలిపారు.

స్పాట్ అడ్మిషన్లకు అవకాశం

నిజామాబాద్‌అర్బన్: గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ కోర్సులో చేరడానికి స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ సైదా జైనబ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, బైపీసీ పూర్తిచేసిన విద్యార్థులు ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ ఐదు సంవత్సరాల కెమిస్ట్రీ కోర్సులు చేయడానికి స్పాట్ అడ్మిషన్లను ఈ నెల 23న నిర్వహిస్తున్నామన్నారు. మహిళా అభ్యర్థులకు ట్రైబల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాల షాద్‌నగర్‌లో, పురుష అభ్యర్థులకు ట్రైబల్ వెల్ఫేర్ నాగర్ కర్నూల్‌లో అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే నాగారంలోని గిరిజన గురుకుల మహిళ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరడానికి స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ ఈ నెల 20 లోపు ముగుస్తుందన్నారు.

కలెక్టర్, అదనపు కలెక్టర్లకు సన్మానం



సుభాష్‌నగర్: నుడా చైర్మన్‌గా ఇటీవల నియమితులైన ఈగ సంజీవ్‌రెడ్డి శుక్రవారం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ యాదిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారిని ఆయన సన్మానించారు. ఈగ సంజీవ్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. డీసీఎంఎస్ చైర్మన్ సాంబారు మోహన్, టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్, కార్యదర్శి శేఖర్, సహాధ్యక్షుడు చిట్టి నారాయణరెడ్డి, నుడా డైరెక్టర్ అభిలాష్, డీసీసీబీ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ ముత్తెన్న, సతీష్‌రెడ్డి, సర్పారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నుడా చైర్మన్‌కు సన్మానం

నిజామాబాద్ సిటీ: నుడా చైర్మన్ ఈగ సంజీవరెడ్డిని శుక్రవారం ఎఫ్‌సీఐ కాలనీ, టెలికం కాలనీ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం సన్మానించారు. అసోసియేషన్ అధ్యక్షుడు రాజమౌళి, ప్రధాన కార్యదర్శి తిరుపతి, కోశాధికారి హనుమండ్లు, వెంకటేశం, పండరి నాయక్, వెంకటి, శ్రీనివాస్, రామస్వామి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి



ధర్నాచౌక్‌లో నిరసన తెలుపుతున్న ఏఎన్ఎంలు

ఖలీల్‌వాడి: కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేసి, ఉద్యోగ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ పేర్కొన్నారు. తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయు)ఆధ్వర్యంలో ధర్నాచౌక్ వద్ద నిరసన తెలుపుతున్న ఏఎన్ఎంలకు శుక్రవారం ఆయన సంఘీభావం తెలిపారు. భూపాల్ మాట్లాడుతూ.. గత 20ఏళ్లుగా పనిచేస్తున్న ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయకుండా, మళ్లీ నోటిఫికేషన్ ఇచ్చి పరీక్షలు రాయాలి అని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. ఏఎన్ఎంల శ్రమను గుర్తించకుండా వారిని పర్మినెంట్ చేయకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, నాయకులు పుష్ప, కవిత, గంగా, జమున, ధన, స్వర్ణ, సరోజ, లలిత, విక్టోరియా, సుశీల, ఇంద్ర, లక్ష్మీ, గంగామణి, విజయ, రేణుక, జ్యోతి, అనురాధ పాల్గొన్నారు.

ఏఎన్ఎంల మానవహారం

నగరంలోని పూలంగ్ చౌరస్తా వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏఎన్ఎంలు మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. యూనియన్ నాయకులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

21నుంచి హెచ్ఎంలకు శిక్షణ

నిజామాబాద్‌అర్బన్ : ఈనెల 21 నుంచి ఉన్నతి అభ్యసన అభివృద్ధి కార్యక్రమానికి సంబంధించి మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ, మోడల్ రెసిడెన్షియల్ హెచ్ఎంలకు శిక్షణ ఉంటుందని, ఈనెల 21 నుంచి 23వ తేదీ వరకు బోర్గాం(పి) ఉన్నత పాఠశాలలో శిక్షణ ఉంటుందన్నారు. బోధన్ డివిజన్‌కు ఈనెల 24 నుంచి 28వ తేదీ వరకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల రాకాసీపేటలో శిక్షణ ఉంటుందన్నారు. ఆర్మూర్ డివిజన్లోని ఈనెల 29వ తేదీ నుంచి సెప్టెంబర్ కూడా తేదీ వరకు జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ఆర్మూర్‌లో శిక్షణ ఉంటుందన్నారు.

పశువులకు టీకాలు

జక్రాన్‌పల్లి: మండలంలోని తొర్లికొండ గ్రామంలో శుక్రవారం మండల పశువైద్య శాఖ ఆధ్వర్యంలో గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. సర్పంచ్ సురేష్, ఉపసర్పంచ్ భూమేశ్వర్, ఎంపీటీసీ పద్మ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

దేవిమాత ఆలయాల్లో ప్రత్యేక పూజలు



నిజామాబాద్ సిటీ: నగరంలోని దేవిమాత ఆలయంలో శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి పూజలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు. లలితా దేవి ఆలయంలో కుంకుమార్చన నిర్వహించారు.

ఘనంగా గోపాల కాల్వలు

సిరికొండ: మండలంలోని రావుట్ల గ్రామంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా శుక్రవారం గోపాల కాల్వలను నిర్వహించారు. గోపాల కాల్వలు ఎక్కడానికి యువకులు పోటీ పడ్డారు. పైకి ఎక్కి ఉట్టి కొట్టారు. ఈ గ్రామంలో కృష్ణాష్టమి వేడుకలు ముందుగా నిర్వహించడం అనాధిగా వస్తోందని గ్రామస్తులు తెలిపారు.

ఇందూరు తిరుమలలో కుంకుమార్చన



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని నర్సింగ్‌పల్లిలోగల ఇందూరు తిరుమల గోవింద వనమాల వేంకటేశ్వర స్వామి క్షేత్రంలో శుక్రవారం కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు పెద్దసంఖ్యలో తరలివచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



ధర్పల్లి: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటపల్లినాగేష్ రెడ్డి అన్నారు. గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని డీబీతండా, దుబ్బాక, రేకులపల్లి గ్రామంలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పథకాలను ప్రజలకు వివరించారు. నాగేష్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పి, కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు యాదగిరి, నాయకులు శ్రీనివాస్, గంగారెడ్డి పోశెట్టి,అశోక్, బాలరాజ్ ఉన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,700	వెండి (కిలో)	75,000
22 క్యారెట్స్	56,347	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	40	60	గాజరుగడ్డ	30	50
బెండకాయ	23	35	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	35	60	దోసకాయ	20	30
దొండకాయ	35	60	ఆలుగడ్డ	17	30
బీర్నీసుకాయ	50	70	గోబిగడ్డ	18	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	25	40
వంకాయ	30	50	బీట్‌రూట్	35	50
పాలకూర	30	50	కరివేపాకు	45	60
మెంతికూర	35	50	చామగడ్డ	35	50
కొత్తిమీర	10	20	గోరుచిక్కుడు	35	50
పుదీనా	50	70	చిక్కుడుకాయ	30	50
క్యాప్సికం	50	70			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	జైలర్(తెలుగు)- 1.10,4.20,7.30, 10.40
స్క్రీన్-2	యోగి(తెలుగు)-1.40
	జిలేబి(తెలుగు)-4.40
	పిజ్జా 3 ది మమ్మీ-7.40
	మిస్టర్ ప్రెగ్నెంట్(తెలుగు)-10.30
స్క్రీన్-3	గదర్-2(హిందీ) -1.10,4.20,10.30
	భోళాశంకర్(తెలుగు)-7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	గాంధీ(తెలుగు)-10.00
	రఘువరన్-బిటెక్(తెలుగు)-1.20
	జైలర్(తెలుగు)-4.10
	డీడీ రిటర్న్స్(తెలుగు)-7.35
	గదర్-2(హిందీ) -10.20
స్క్రీన్-2	గదర్-2(హిందీ)-12.00
	జైలర్(తెలుగు)- 3.35,6.35,10.00
స్క్రీన్-3	జైలర్(తెలుగు)- 10.00
	పిజ్జా 3 ది మమ్మీ(తెలుగు)-1.25
	బ్లూ బెటిల్(ఇంగ్లీష్)-4.25,10.30
	యోగి(తెలుగు)-7.15
స్క్రీన్-4	బ్లూ బెటిల్(తెలుగు)-10.10
	ప్రేమ్‌కుమార్(తెలుగు)-1.00
	భోళా శంకర్(తెలుగు) -4.10
	మిస్టర్ ప్రెగ్నెంట్(తెలుగు)-7.30
	ఓఎంజీ-2(హిందీ)-10.30
దేవి	రఘువరన్-బిటెక్(తెలుగు)- 8.00,2.15
	యోగి(తెలుగు)- 6.00, 9.15
నటరాజ్	గదర్-2(హిందీ)
లలితామహల్	భోళా శంకర్(తెలుగు)
విజయ్	జైలర్(తెలుగు)